

మొయినాబాద్‌లోని ఎన్కేపల్లిలో సామూహిక వినాయకుని నిమజ్జన ర్యాలీ

# గంగమ్మ ఒడికి.. గణనాథులు

**వైభవంగా వినాయకుల శోభాయాత్ర**

**ర్యాలీలో నృత్యాలతో ఆకట్టుకున్న భక్తులు**

**చెరువుల్లో నిమజ్జనం**

ఆయా మండలాల పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో పది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుల నిమజ్జన కార్యక్రమం మంగళవారం వైభవంగా, కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ర్యాలీలు చేపట్టగా, డ్యాన్స్‌లు చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ 17

మొయినాబాద్‌లో..

షాద్‌నగర్ పట్టణంలోని జై భవాని యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న గణనాథుడు

తుర్కయాంజాల్ మాసబ్ చెరువులో నిమజ్జనం అవుతున్న గణనాథుడు

మొయినాబాద్‌లోని ఎన్కేపల్లిలో ర్యాలీలో డ్యాన్స్‌లు చేస్తున్న యువకులు

ఇబ్రహీంపట్నం తట్టిఖానా చెక్‌డ్యాంలో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు

తుర్కయాంజాల్‌లో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు

కడ్తాల్: వినాయక నిమజ్జనంలో పాల్గొన్న నాయకులు, మహిళలు

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

**రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుపై**

**బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం**

షాద్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించినందుకు నిరసనగా బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో మంగళవారం తెలంగాణ తల్లి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, కౌన్సిలర్లు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, అమరుల త్యాగాలను మరువకుండా, తెలంగాణ స్ఫూర్తి కనుమరుగు కాకుండా పరిపాలించాలనే సదుద్దేశంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంకల్పించడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయానికి– అమర జ్యోతికి నడుమ రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసే చోట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. అదే విధంగా కొందుర్గు మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, మండల నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, ఈశ్వర్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, నర్సింహ, నాయకులు లక్ష్మణ్, వెంకట్‌రెడ్డి, నారాయణ, వీరేశం, సుధీర్, నర్సింహ, శంకర్, సుజీవన్, రవియాదవ్, శ్రీను, శ్రీను, రాఘవేందర్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, శరత్ కృష్ణ, రవికిరణ్, పి.గోపాల్, తేజ పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదని డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ స్థానిక నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సింగల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు వీరయ్య, శ్రీపాల్, నాయకులు కుమార్, సుభాశ్, రమేశ్, శ్రీనూ నాయక్, భీమయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

ఆమనగల్లు జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, నేనావత్ పత్యానాయక్, నాయకులు

**కడ్తాల్ :** తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థలంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని అవమానించడమేనని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంబాల పరమేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు రామకృష్ణ, లక్ష్మణాచారి, నర్సింహ, లాయక్‌అలీ, రమేశ్, అంజి, మహేశ్, శ్రీకాంత్, రవి, వసంతకృష్ణ, రాజు, శ్రీను పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, యువజన నాయకులు వీరేశ్, కరుణాకర్, శేఖర్ గౌడ్, మహేశ్, శ్రవణ్, సురేశ్, రంజిత్, వినయ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో తెలంగాణతల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఇబ్రహీంపట్నంలోని దండుమైలారంలో తెలంగాణతల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ కృపేశ్, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు

రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ తల్లిని తీవ్రంగా అవమానించారని ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం దండుమైలారంలో తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు జంగయ్య ముదిరాజ్, వేణుగోపాల్‌రావు, జగదీశ్వర్, బీఆర్ఎస్ యువజన నాయకులు రాజు, నాయకులు లింగం, శ్రవణ్‌తో పాటు పాల్గొన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలోని తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

**దండుమైలారంలో..**

ఇబ్రహీంపట్నంరూరల్ : తెలంగాణతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, తదితరులు

కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాద్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌పై జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 17: షాద్‌నగర్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించి వందనం సమర్పించారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి భారత యూనియన్‌లో విలీనమయ్యేలా కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లాభాయ్‌పటేల్ అని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి అమరులైనా త్యాగాలను కొనియాడారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటమాధవరావు, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రంగస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జయంత్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పార్థసారథి, పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ విజయ్‌కుమార్, ప్రభుత్వ దవాఖానలో డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ బక్కనయాదవ్, వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం ఎదుట ఏడీ రాజారత్నం, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో నాగమణి, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మాజీ చైర్మన్ విశ్వం, కమిషనర్ వెంకన్న, నాయకులు చెన్నయ్య, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రమేశ్, దామోదర్, దిలీప్, అర్జున్‌లక్ష్మణ్, ప్రవీణ్, రవి, నర్సింహ, చెన్నయ్య, అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ**

ఇబ్రహీంపట్నం : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ స్రవంతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**ఇబ్రహీంపట్నంరూరల్‌లో..**

**ఇబ్రహీంపట్నంరూరల్ :** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో వెంకటమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే, మండల పరిధిలోని దండుమైలారం, ముకునూరు, కప్పాడు, రాయపోల్, పోచారం, ఉప్పరిగూడతో పాటు పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**ఆదిబట్ల :** మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాఘవేందర్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు లావణ్య, అర్చన, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి మండల కేంద్రంలో..**

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్యగౌడ్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు. చేవెళ్ల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ కృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. చేవెళ్ల, ముడిమ్యాల్ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయాల్లో సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ సురేందర్, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్‌లు యాదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మంచాల :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళవారం మంచాల తహసీల్దార్ కార్యాలయం, కేవీవీ ప్రసాద్‌రావు, ఎంపీడీవో కార్యాయ ఆవరణలో బాలశంకర్, ప్రాథమిక వ్యవసాయ కార్యాలయం వద్ద చైర్మన్ హనుమంత్‌రెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**కడ్తాల్ :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ముంతాజ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద డీటీడీవో రామేశ్వరీదేవి, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ శివప్రసాద్ జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎస్ఐ వరప్రసాద్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, బీచ్చానాయక్, జహంగీర్ అలీ, ఆర్ఐ రాజారెడ్డి, వినయ్‌రెడ్డి, ప్రవీణ్, మహేశ్, సమీర్, మల్లయ్య పాల్గొన్నారు.

**యాచారం :** మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జిల్లా సంక్షేమ, మండల ప్రత్యేకాధికారిణి పద్మజారమణి పాల్గొని తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అధికారులతో కలిసి ఆమె ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ అయ్యప్ప, సీహెచ్‌సీ దవాఖాన ఎదుట సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ల వద్ద సీఐలు శంకర్‌కుమార్, నరసింహరావులు, రైతువేదిక వద్ద ఏవో హరినాథ్, ఐకేపీ కార్యాలయం ఎదుట ఏపీఎం సుదర్శన్‌రెడ్డి, విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఏఈ సందీప్‌కుమార్‌లతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో కుసుమ మాధురి. పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ ప్రమోద్‌కుమార్, సింగిల్ విండో కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్, ప్రభుత్వ దవాఖాన ఆవరణలో వైద్యాధికారి పరీక్షిత్ నరేందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్, సింగల్‌విండో సీఈవో దేవేందర్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సత్యం, కుమార్, బాలస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

**షాబాద్ :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం షాబాద్ మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ కార్యాలయంలో..**

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా విరాట్ విశ్వకర్మ జయంతి

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 17: పట్టణంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని షాద్‌నగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివమారుతి గీతా అయ్యప్ప మందిరం నుంచి శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి ఊరేగింపును వైభవంగా చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం దేవాలయం ఆవరణలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని చేపట్టారు. అంతకు ముందు నాదస్వరం, పతాక ఆవిష్కరణ, వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**కడ్తాల్ (తలకొండపల్లి) :** మండలంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మలు నిర్వహించిన, పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, లింగంగౌడ్, శరత్, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రవికుమార్‌చారి, నాయకులు ఫాల్గుణచారి, శరత్‌చారి, రవిచారి, సత్యంచారి, సింహ్మాయ్యచారి, విష్ణుమూర్తి, నాయకులు నరేందర్‌గౌడ్, విజయ్‌కుమార్ రాజు, భక్తులు పాల్గొన్నారు.

**షాబాద్ :** విశ్వకర్మ సంకల్పంతోనే సకల సృష్టి నిర్మాణం జరిగిందని విశ్వకర్మ సంఘం సభ్యులు తెలిపారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో విరాట్ విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

కడ్తాల్, సెప్టెంబర్ 17: గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్టయిన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శివప్రసాద్ వివరాల ప్రకారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన మహ్మద్ అబ్బాస్ పెయింటర్‌గా పని చేస్తున్నాడు. కొంతకాలంగా అబ్బాస్ తరచూ హైదరాబాద్‌లోని ధూల్‌పేట్ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి, ఆమనగల్లు పట్టణానికి చెందిన మిత్రుడు పవన్‌తో కలిసి సేవించేవాడు. అలాగే కావాల్సిన వారికి గంజాయి అందించేవాడు. ఈ నెల 16న ముద్విన్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సమీపంలో అబ్బాస్ గంజాయి సేవిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు, ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి అబ్బాస్‌ని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న 27 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించామని, పవన్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

## జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు

**నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

ఆమనగల్లు, సెప్టెంబర్ 17: జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆమనగల్లు పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్‌తో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో నేరస్తుల వివరాలను వెల్లడించారు. మండలంలోని మేడిగడ్డ సమీపంలో ఉన్న సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో జూలై 20/2024న రాత్రి సమయంలో కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారని నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా ఈ నెల 16వ తేది రాత్రి పోలీసులు గస్తీ చేపట్టగా ఆమనగల్లు పట్టణంలో సేవాలాల్ గుట్ట వద్ద ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోవటానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్నారు. ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా తమ పేర్లు వజ్రగిరి సత్యరాజు, వజ్రగిరి మధు అని తమది కర్నూల్ జిల్లా డోన్ మండలం పీపెల్లి గ్రామం అని కొంతకాలంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నివాసం ఉంటున్నామని జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వారు అంగీకరించినట్లు వెల్లడించారు. డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా వ్యవసాయ బోరుమోటరు పంపుసెట్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ వైరును విక్రయించి వచ్చిన డబ్బులను అందరూ పంచుకునేవారు. సోలార్ విద్యుత్ ప్లాంట్లలో సైతం కాపర్ వైరు దొంగతనాలకు పాల్పడుతున్నారు. జూలై నెలలో మేడిగడ్డ గ్రామం వద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో కాపర్ వైరును దొంగిలించారు. ఈ ముఠా గతంలో చేసిన మొత్తం దొంగతనాలను ఒప్పుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 1, మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4, అడ్డాకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, చిన్న చింతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 1, నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మండలంలోని బండరావిరాల గ్రామానికి చెందిన పసుమాల ధనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స చేయించుకోగా, మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 18వేల చెక్కును ధనమ్మ భర్త కృష్ణకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు.

- అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 17

## నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్, సెప్టెంబర్ 17: వ్యవసాయరంగానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులను ఆదుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో లోవోల్టేజీ కారణంగా బోర్ మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి మాట్లాడారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా విద్యుత్‌ను అందించాలని తెలిపారు. 2013లో రూ.2 కోట్ల వ్యయంతో చల్లంపల్లి గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడి నుంచే సాలార్‌పూర్, వంపుగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంద పేర్కొన్నారు. వెంటనే సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

**బీటీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి...** కడ్తాల్ గ్రామం నుంచి చల్లంపల్లి గ్రామం మీదుగా పడకల్ గేట్ జరుగుతున్న, బీటీ డబుల్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కే